




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 19 సెప్టెంబర్ 2025
పేజీలు 8




# కష్టపడే వారికే పదవులు

◆ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం,,

◆ సిద్ధవటం లో ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతానికి కృషి చెయ్యాలి,,

◆ సిద్ధవటం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ◆ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

◆ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

రాజంపేట, మేజర్ న్యూస్‌బీ పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత పదవులు లభిస్తాయని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట టిడిపి కార్యాలయం లో సిద్ధవటం తెలుగు తమ్ముళ్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించా రు. సందర్భంగా పలువురు తమ సమస్యలను ఆయన ముందు ఉంచారు. అధికారుల తీరు, గ్రామాలలో సమస్యలు, పార్టీలో ఉన్న ఇబ్బందులు, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అతి త్వరలో అన్ని సమస్యకు పరిష్కారం అవుతాయనీ,ప్రతి

మిగతా 2లో






## శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా పోతుగుంట

-కాషాయ సేవకునికి శివయ్య అనుగ్రహం,,

-మారనున్న శ్రీశైలం రూపు రేఖలు,,

-రాజంపేట ప్రజల హర్షాతిరేకాలు,,





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆ పార్టీ నంద్యాల జిల్లా పరిశీలకుడు పోతుగుంట రమేష్ నాయుడుకు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌పదవి వరించింది. ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. మహాశివుని సేవ చేసేందుకు తనకు

మిగతా 2లో

## హత్యారాలను ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతాం

-చమర్తిని సన్మానించిన హత్యరాల దేవస్థానం కమిటీ

-ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాజంపేట టిడిపి ఇంచార్జ్ హామీ

**రాజంపేట,మేజర్ న్యూస్:** హత్యరాల దేవస్థానం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అన్ని సౌకర్యాలు కల్పించి తీర్చిదిద్దుతామని సమర్థవంతంగా పనిచేసే ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రతిష్టను పెంపొందించేలా కృషి చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. గురువారం రాజంపేట టిడిపి కార్యాలయం లో ఆలయ కమిటీ సభ్యులు చమర్తి జగన్మోహన్ రాజుని ఘనంగా సన్మానించారు. తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటామని, ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూల నాగమణి, కమిటీ మెంబర్లు రమాదేవి, చిన్నయ్య, రమేష్, భారతి, వెంకటేశ్వర్లు, వేణుమాధవ్, నరసింహులు, ఎక్స్ ఎక్స్ ఎక్స్ ఆఫీషియో మెంబర్ పద్మనాభ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బ్లాక్ మార్కెట్

-పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టివేత -అటు నిల్వ, ఇటు రవాణా

-పేదల బియ్యం పక్క రాష్ట్రాలకు - రేషన్ మాఫియా జోరు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

రేషన్ తో పెద్ద పరేషాన్ అవుతుంది. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చుపెట్టి అందిస్తున్న బియ్యాన్ని లబ్ధిదారులు కొంచెం ఎక్కువ రేటుకు అమ్ముకుంటుంటే ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలించి పక్క రాష్ట్రాలకు రవాణా చేసి భారీ రేటుకు రేషన్ మాఫియా అమ్ముకుంటుంది. ప్రభుత్వం ఎక్కువ రేటు ఇచ్చి తక్కువ రేటుకు ప్రజలకు అందిస్తుంటే, ప్రజలు చాలామంది తిరిగి ఎక్కువ రేటుకి అమ్మే బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు అమ్మేస్తున్నారు. అంటే ఎక్కడి నుండి అయితే బియ్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో మళ్లీ అక్కడికే ఈ బియ్యం చేస్తున్నాయో లేక హెూటల్స్ ఇతర బియ్యం వ్యాపారులకు ఆదాయ మార్గాలుగా మారుతున్నాయో అర్థం కాలేదు కానీ రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలిపోతూ అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు పరేషాన్ తెప్పిస్తుంది. గురువారంపుల్లంపేట మండలం జాగువారి పల్లి పొలం నందు కర్ణాటక రిజిస్ట్రేషన్ తో కలిగిన లారీ నెంబర్ కే ఏ 56 3519 నందు ప్రభుత్వ




ప్రజా పంపిణీకి చెందిన పిడిఎస్ బియ్యం ఉన్నట్లు విశ్వనిత సమాచారం మేర తాహసిల్దార్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ మరియు గ్రామ రెవెన్యూ వారు లారీని పరీక్షించి చూడగా లారీ నందు సుమారు 309 బస్తాలు ఒక్కొక్క బస్తా సుమారు 50 కేజీలు మొత్తం 15.45

మిగతా 2లో



## కష్టపడే వారికే పదవులు,,

**(మొదటి పేజీ తరువాయి)**పంచాయితీ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, కష్టపడే వారికి ఎవరి సిఫార్సు లేకుండానే పదవులు లభిస్తాయని,కష్టపడే వారికి అండగా ఉంటానని,సమైక్యంగా ఉంటే టీడీపీ కి తిరుగులేదన్నారు.ప్రతి ఒక్కరి బయోడేటా అధిష్టానం వద్ద ఉందనీ, అధికారులు టీడీపీ కేడర్‌తో కలిసి పని చెయ్యాలనీ, క్యాడర్ను ఇబ్బందులు చేసే అధికారులపై చర్యలు తప్పవని,ప్రతి నాయకుని కి పనితీరు ఆధారంగా ప్రాధాన్యత కల్పిస్తామని,రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పని చెయ్యాలనీ, సిద్ధవటం మండలంలో కొన్ని ఇబ్బందులు ఉన్న అతి త్వరలోనే అన్ని ఇబ్బందులు తొలగిస్తామని,మీరు పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి,నేను అండగా ఉంటానని, సిద్ధవటం టిడిపి శ్రేణులకు రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు హామీతో కూడిన దిశానిర్దేశం చేశారు.



## రేషన్ బ్లాక్ మార్కెట్

**(మొదటి పేజీ తరువాయి)**క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. సదరు లారీ డ్రైవర్ బీదర్ జిల్లా వంగూరు గ్రామం క్రాంతి కుమార్ గా గుర్తించారు. సదరు పిడిఎస్ బియ్యం ని త అధికారుల ఉత్తర్వులు మేర వరకు స్టాక్ పాయింట్ అప్పుజెప్పడమైనది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే సమయంలో గురువారం రాజంపేట మండలంలో కూడా ఒక గోడౌన్ లో భారీ ఎత్తున రేషన్ బియ్యం దొరకడం చూస్తుంటే అసలు రేషన్ బియ్యం పేద ప్రజలకు వెళ్తున్నాయా లేక డైరెక్ట్ గా ఇతర రాష్ట్రాల బ్లాక్ మార్కెట్కు వెళ్తన్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. మరి ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ను అరికట్టాలంటే సరికొత్తగా ఈ రేషన్ పంపిణీ వ్యవస్థ పై ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి ఒకే రోజు భారీ




ఎత్తున అక్రమ రవాణా బయటపడటంతో రేషన్ బియ్యం లో పందికొక్కులు పడ్డాయని, ప్రభుత్వం అరికట్టాలని, రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటున్న లబ్ధిదారులకు, కొన్ని బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న వారికి బుద్ధి వచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా పోతుగుంట

**(మొదటి పేజీ తరువాయి)**అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన ఆయన దైవ సేవ, ధార్మిక కార్యక్రమాలు లెక్కలేనన్ని చేపట్టారు. అలాంటి వ్యక్తికి శ్రీశైలం దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవి దక్కడంపై రాజంపేట వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపైనా స్పందించాలనుకునే మనస్తత్వం కలిగిన ఆయన నిఖార్సయిన రాజకీయ నాయకుడు. పదవుల కోసం ప్రాకులాడటం, తప్పు చేసినోళ్లను వెనకేసుకు రావడం వంటి వాటికి ఆయన చాలా దూరంగా ఉంటారు. ఏదోక సమస్యపై స్పందించడం, పార్టీ కార్యక్రమాలు చేపట్టడం, ధార్మికమైన వివిధ రకాల పనులు చేసి పెట్టడం ద్వారా నిత్యం వార్తల్లో ఉండే నాయకుడిగా రాజంపేట నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

### తాళ్లపాకకు మహర్దశ

అన్నమాచార్యుల వారి జన్మస్థలమైన తాళ్లపాక అనేక ఆలయాలతో ఆధ్యాత్మిక నగరంగా వెలుగొందాల్సి ఉన్నప్పటికీ కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆఊరికి తీవ్రమైన అన్యాయం చేయడాన్ని ఆయన నిరసించారు. ఆఊరికి తగిన న్యాయం చేయడానికి చాలా కృషి చేశారు. టీటీడీ అధికారులతో మాట్లాడుతూ తాళ్లపాక గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నారు. అక్కడి అన్నమాచార్య మందిరం పక్కన చెరువులో శతాబ్దాల తరబడి మరుగున పడిపోయిన బ్రహ్మ సూత్ర శివలింగానికి పూజలు చేసి ప్రాచుర్యంలోకి తేవడంలోనూ తనదైన పాత్ర పోషించారు. తాళ్లపాకలో పురావస్తుశాఖ తవ్వకాలనూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం దేవస్థానం ఛైర్మనుగా ఎంపిక కావడం శివయ్య ఆశీర్వాదంగానే భక్తులు భావిస్తున్నారు. ఆ హోదా లో తాళ్లపాక అభివృద్ధికి పాటుపడటం, ఆధ్యాత్మిక చరిత్రను వెలుగు లోకి తీసుకురావడం ఆయనకు మరింత సులువుగా ఉంటుంది. పోతు గుంట రమేష్ నాయుడు ఆవిషయాన్ని విస్మరించకుండా గట్టిగా పట్టుకుంటే తాళ్లపాకకు మహర్దశ మొదలైనట్లుగానే భావించొచ్చు.

# ఘనంగా చమర్తినీ సన్మానించిన సిద్ధవటం టీడీపీ నాయకులు





**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలానికి అభివృద్ధికి కృషి చేస్తామని రాజంపేట టిడిపి ఇంచార్జ్ హామీ ఇచ్చారు. సిద్దవటం మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. రాజంపేట టిడిపి కార్యాలయం లో సిద్ధవటం టీడీపీ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు ను ఘనంగా సన్మానించారు అనంతరం ఇటీవల రాష్ట్ర డైరెక్టర్గా నియమితులైన డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,మండల క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడులను ఘనంగా సన్మానించి స్వీట్ లు పంచిపెట్టారు అనంతరం ఇన్చార్జి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని పార్టీ తనంతట తానే గుర్తించి పదవులు అందజేస్తుందని కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటానని, సిద్ధవటం మండలానికి అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి, దశరథ రామానాయుడు, వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కు పదవులు వస్తాయని రాష్ట్రస్థాయి డైరెక్టర్ నాగూర్ వీరభద్రుడు కు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని వారు తెలియజేశారు అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష ఇన్చార్జి జగన్మోహన్ రాజుకు గజమాల వేసి సాలువ తో సత్కరించి జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాజీ మండల కన్వీనర్, మామిడి సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్, జంగిటి రాజేంద్రప్రసాద్, లింగంపల్లి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నరసింహారెడ్డి, బీసీ నాయకులు పుత్తబాబు, మహేశ్వర్ రెడ్డి, రమణ యాదవ్, పాలకొండయ్య యాదవ్, శేఖర్ రెడ్డి, వీరనాల రామచంద్ర, మురళి రాయల్, హరి, షేక్ బాబ్జి, షేక్ మస్తాన్, బత్తిన వెంకటయ్య, కల్లోజి వినోద్, భవనాసి మునయ్య, భవనాసి వెంకటసుబ్బయ్య, కల్లోజి వెంకటసుబ్బయ్య, మందపల్లి వెంకటయ్య, బి. వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డితోపాటు ఎంపీని కలిసిన వైసిపీ నాయకులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఏపీ లిక్కర్ స్కాం కేసు విచారణ నేపథ్యంలో విజయవాడ ఏసీబీ కోర్టు వద్ద ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ దండాల రవిచంద్రా రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.సీ ఈశ్వర్ రెడ్డి,రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ లికార్యదర్శి,జిల్లా వక్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ కరీముల్లా,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వేణుగోపాల్,నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు దేవిరెడ్డి పద్మజా రెడ్డితో కలసి కలవడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏపీ లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని,త్వరలోనే ఆ కేసుల నుండి ఎంపీ కడిగిన ఆణిముత్యంలో బయటికి వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారానికి వీఆర్ఏల నిరసన కార్యక్రమాలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏల నిరసన కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు.గురువారం బి. కొత్తకోట మండల గ్రామ రెవిన్యూ సహాయకులు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వి.ఆర్.ఏ.ల ప్రధాన సమస్యలైన పేస్కేలు అమలు,నామినీలను వి.ఆర్.ఏ.లుగా నియమించాలని,అర్హులకు ప్రమోషన్స్, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు నేటికి పరిష్కారం కాలేదన్నారు.వీటిని పరిష్కరించాలని మన సంఘం ఎ.పి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (రి.నెం.59/86) రాష్ట్ర కమిటి వి.ఆర్.ఎ.ల సమస్యలపై క్రింది ఆందోళన,పోరాట కార్యక్రమాల కార్యాచరణను నిర్ణయించిందన్నారు.సెప్టెంబర్ 18,19 తేదీలలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి అనంతరం ఎమ్.ఆర్.ఓ.కి వినతి పత్రం అందజేయడం,సెప్టెంబర్ 20వ తేదీ ఆర్.డి.ఓ.కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించడం,సెప్టెంబర్ 22వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో వీఆర్ఏ ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో మనం నిర్వహించిన ఛలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా మన సంఘ నాయకత్వంపై రెండు కేసులు పెట్టడం జరిగింది.ఒక కేసులో 25 మంది వి.ఆర్.ఏ.లు,ఇంకో కేసులో 38 మంది వి.ఆర్.ఏ.లపై కేసులు పెట్టారని,ఈ రెండు కేసులపై ఇప్పటికే కోర్టు వాయిదాలకు తిరుగుతున్నామని,ఈ నెల 25వ తేదీ రెండు కేసుల వాయిదాలు ఉన్నాయని,ఈ కేసులలో ఉన్న అందరూ 25వ తేదీ కోర్టుకు హాజరవ్వాలని,ఈ కేసుల వలన మనం ఛలో విజయవాడ కార్యక్రమం తేది ఫైనల్ చేయలేదని,25వ తేదీ వాయిదా సందర్భంగా అందరం చర్చించి ఛలో విజయవాడ కార్యక్రమం తేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు.







## జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

### -జిల్లా, డివిజన్, మండల స్థాయి పనులు మాత్రమే కాకుండా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి



**కేవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం జిల్లాలో అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ను పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధక,సివిల్ సప్లై, మైనర్ ఇరిగేషన్, రీ సర్వే, ఎడ్యుకేషన్, శ్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ, పి 4,హౌసింగ్, పంచాయతీరాజ్, స్వమిత్వ, ఐ విఆర్ఎస్, ఏపీ ఎస్పీడీసీఎల్ తదితర అంశాలపై నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికారులను ఆదేశించారు.ప్రతి పంచాయతీ కార్యదర్శి, లు ప్రతి 15 రోజులకు ఒకసారి తాగునీటి వనరుల తనిఖీ చేయాలి. ప్రకారం క్లోరినేషన్, శుభ్రపరిచే చర్యలు తప్పనిసరిగా చేయాలి. ప్రతి సారి ఫోటోలు, టైమ్ స్టాంప్‌తో రికార్డులు ఉండాలని ఆదేశించారు.పైప్‌లైన్ ఎక్కడా డ్రైనేజీ లైన్‌తో కలిసిపోకూడదని, అలాంటి చోటు ఎక్కడైనా కనిపిస్తే, సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారులు జాయింట్‌గా బాధ్యత వహించాలన్నారు. ట్యాంకుల కవరేజ్ తప్పనిసరి. ట్యాంకులపై సరైన కవర్లు ఉండాలని లేకుంటే పక్షులు, ఎలుకలు, చెత్త వంటి పదార్థాలు నీటిలో పడే ప్రమాదం ఉందన్నారు. ట్యాంకుల శుభ్రపరిచే పనులు రెగ్యులర్‌గా చేయాలి.ఈ వారం చివరికల్లా అన్ని గ్రామ పంచాయతీలు, అధికారులు కలసి నివేదిక ఇవ్వాలని, పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా ట్యాంకులుకు మూత ఉన్నాయని, క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోంది అని నిర్ధారించుకొని నివేదికలను అందజేయాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్య పెద్దగా లేదని చెప్పారు. అయితే, పంపిణీ, నిర్వహణ, పరిశుభ్రత అంశాల్లో కఠిన చర్యలు అవసరమని అన్నారు. అలాగే సింగిల్ విలేజ్ స్కీమ్స్, బోరువెల్స్ వద్ద రీచార్జ్ స్ట్రక్చర్స్‌ను ఈ రోజే తనిఖీ చేసి ఎక్కడైనా లేకుంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదానికి పంపాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కలకడ మండలంలోని వాటర్ సప్లై పాయింట్లను పరిశీలించి నీటి కొరత సమస్యలు ఎదుర్కొనే గ్రామాలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రైతు బావుల సమీపంలో అదనపు రీచార్జ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి, ఈ ప్రణాళికలపై రైతులతో చర్చించి వారి సూచనల ఆధారంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లా అధికారులు , డివిజన్, మండల స్థాయి పనులు మాత్రమే కాకుండా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని వచ్చే ఆరు నెలల్లో, వచ్చే ఒక సంవత్సరంలో మీరు చేయాలనుకున్న కొత్త ప్రతిపాదనలు ,ప్రణాళికలను పూర్తిగా సిద్ధం చేసుకోవాలని, తదుపరి సమావేశంలో వాటిపై సమీక్ష ఉంటుందన్నారు. అంతేకాక, నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు, వివిధ ప్రాజెక్టులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిపై చర్యల నివేదికలు సమర్పించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి సారీ పీలేరు నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ఆర్డిఓ, డి ఆర్ డి ఏ పి డి పుష్పగుచ్ఛం ఇచ్చి, దుశ్యాలవతో సత్కరించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, డిపిఓ రాధమ్మ,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, వాల్మీకిపురం, కలికిరి,కలకడ, గుర్రంకొండ, కె.వి పల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు, ఎంఈఓ లు, మండల సర్వేలు, ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉలవలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** మానవునికి ఉలవలు తినడం వల్ల మనిషి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని కొందరు నిపుణులు సూచిస్తున్నారు.వాటిలో ఎక్కువగా ప్రొటీన్లు క్యాల్షియం ఐరన్ ఫాస్పరస్ ఫైబర్ పుష్కలంగా ఉంటాయని అన్నారు.ఉలవలు పోషకాహార లోపాన్ని తగ్గించడంలో కాకుండా, డయాబెటిస్ నియంత్రించడంలో చాలా వరకు సహాయపడతారని అంట్టున్నారు. అధిక ఫైబర్ కంటెంట్ వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు నుంచి ఉపశమనం కలుగుతుందని చెబుతారు.అదేవిధంగా శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తుందని అలాగే మూత్ర శయ సమస్యలు నుండి కూడా ఎంతో ఉపశమనాన్ని పొందవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.



# తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడు ఇడగొట్టి రెడ్డిశేఖర్

▪ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు ▪ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ఎన్నికైన వేళ ఘనసన్మానం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి ఇడగొట్టి రెడ్డిశేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప) వీరవిధేయుడని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసించారు.ఒకటో వార్డుకు చెందిన డ్యాన్స్ రెడ్డెప్పను ఇటీవల మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యేని డ్యాన్స్ రెడ్డెప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధమైన సేవలందించి,పార్టీ బలోపేతానికి డ్యాన్స్ రెడ్డెప్ప విశేషమైన కృషి చేశారని కొనియాడారు.ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమించడం హర్షణీయమన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆశీస్సులతో మదనపల్లి టమోటా మార్కెట్ డైరెక్టరుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. కమిటీ సభ్యులతో కలిసి మార్కెట్ యార్డ్ అభివృద్ధి,రైతుల సమస్యల పరిష్కారానికి అన్నివిధాలుగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ఎన్నికైన డ్యాన్స్ రెడ్డెప్పకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులుయర్రబెల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఎస్.ఏ కరీముల్లా,రవిచంద్రా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్సార్సీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ దండాల రవిచంద్రా రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి కేసు విచారణ నేపథ్యంలో గురువారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఆయన సోదరుడు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు విజయవాడకు విచ్చేశారు.ఈ నేపథ్యంలో ఎస్.ఏ.కరీముల్లా,రవిచంద్రా రెడ్డిలు సైతం విజయవాడకు వెళ్లి వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ నమ్ముకున్న నాయకులు,కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలిచే పెద్దిరెడ్డి కుటుంబం,ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుతో ఇబ్బందులను ఎదుర్కొంటోందని,ఇటువంటి పరిస్థితుల్లో వైకాపా శ్రేణులంతా పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా నిలవడం శుభపరిణామమన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల అభిమానం నుండి పెద్దిరెడ్డి కుటుంబాన్ని దూరం చేయలేరని స్పష్టం చేశారు.ఉపరాష్ట్రపతి ఎన్నికలకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసినప్పుడు ఢిల్లీలో ఓటు వేయడానికి వెళితే అక్కడ ఎంతోమంది ఎంపీలు మిథున్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించడమే ఆ కుటుంబానికి ఉన్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎంపీపై పెట్టిన అక్రమ కేసులను తొలగించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వీరితోపాటు వైఎస్సార్సీపీ తంబళ్లపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దేవిరెడ్డి పద్మజా రెడ్డి మాజీ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# బలిజ సేన ఆధ్వర్యంలో అతికారి కృష్ణకు ఘన సత్కారం

అందరూ కలిసి ఉంటేనే కలదు సుఖం ▪ రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :**
అందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని ఒకరికొకరు తోడుగా నిలిచి ముందుకు వెళ్లాలని.రాజంపేట పార్లమెంట్జ జనసేనపార్టీ అ తికారి కృష్ణ. వెల్లడించారు. గురువారం, చిట్వేలి మండలంలో బలిజ సేన, రాష్ట్ర ఉపాధ్యక్షులుయర్రం శెట్టి మస్తాన్ రాయులు, ఆహ్వానం మేరకు అన్నమయ్య జిల్లా బలిజ సేన అధ్యక్షులు కే, ఎస్ నరసింహ, అ తికారి కృష్ణ, బలిజ సేన, చిట్వేల్ కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. అతికారి కృష్ణకు ఎర్రం శెట్టి మస్తాన్ రాయులు, కె ఎస్ నరసింహ, శాలువాలు కప్పి బలిజ సేన, మెమోటోను అందజేశారు. ఈ సందర్భంగా అ తికారి కృష్ణ మాట్లాడుతూ అందరి కలయికతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఒకరికిఒకరు దృఢంగా నిలిచి సహకరించు కుంటే అంతకన్నా బలం మరి ఒక్కటి ఉండదన్న విషయనీ గుర్తు చేశారు. వ్యక్తిగతంగా మనకు మనకు ఎన్ని ఉన్నా కలవాల్సిన సమయం వచ్చినప్పుడు కలిసి నడిస్తేనే అదే బలం అన్నారు. మర్యాద పూర్వకంగా చిట్వేలి మండలానికి రావడం జరిగిందని అందరి ఆదరాభిమానం మరువ లేమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అబ్బి గారి గోపాల్, మాదాసు శివ, జనసేన పార్టీ మైనార్టీ నాయకులు రియాజ్, మద్దూరి మన్మధ, మిత్ర బృందం జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల భీమా సదుపాయం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట అనంతసముద్రం గ్రామ పంచాయతీ పుల్లారెడ్డిపల్లి హరిజనవాడ గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఆధ్వర్యంలోవిడ్స్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ హరికృష్ణ ప్రజలకు బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించారు.పీఎంజేజే వైబివై పథకంలో నమోదైన మోచర్ల మణిప్ర సాద్ అనారోగ్యంతో మృతి చెందడంతో, అతని భార్య సుభాషిణికి బ్యాంకు ద్వారా రూ.2 లక్షలభీమారౌడీజమ చేయడంతో సంబం ధిత చెక్కును కార్యక్రమంలో హరికృష్ణ సుభాషిణికి అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన హరికృష్ణ, 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గల వారు రూ.436 ప్రీమియంతో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజనలో నమోదు కావడం ద్వారా మృతి సందర్భంలో కుటుంబానికి రూ.2 లక్షలు భీమా సదుపాయం లభిస్తుందని వివరించారు. అలాగే 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారు రూ.20 ప్రీమియంతో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనలో కూడా నమోదు కావచ్చని తెలిపారు. అటల్ పెన్షన్ యోజన, ఆర్.డి, ఎఫ్.డి, ఎన్పీఎస్, వాత్సల్య, సుకన్య సమృద్ధి యోజనలను కూడా అర్హులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలోపుల్లంపేటసి.ఎఫ్.ఎల్.కౌన్సిలర్ మహేష్, ఓబులవారి పల్లి కౌన్సిలర్లు ప్రతాప్, శ్రీహరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న శక్తి టీం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో శక్తి టీం బృందాలు చట్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులకు శక్తి యాప్, డయల్ 100, 112, 1091, 1098, 181, 1930 వంటి అత్యవసర సేవల గురించి వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులపై వివరించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ ప్రభావం, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం మరియు మహిళల రక్షణకు ఉన్న ఇతర చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికలు, యువతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో జాగ్రత్త, ఆత్మవిశ్వాసం, చట్టపరమైన అవగాహన పెరుగుతోందని అధికారులు తెలిపారు.



# నూలివీడు యువకునికి మెడిసిన్ పీజీలో రాష్ట్రస్థాయిలో 202 ర్యాంక్



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలం నూలువీడు పంచాయతీ చెందిన నక్కల కొండారెడ్డి అనే యువకునికి మెడిసిన్ పీజీలో రాష్ట్రస్థాయిలో 202 ర్యాంకు సాధించాడు. ఇతను స్థానిక నూలువీడులోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించాడు అనంతరం ఇంటర్మీడియట్ లు బైపిసి తీసుకొని ఎస్వి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశాడు. ఎంబిబిఎస్ పూర్తయిన అనంతరం పీజీకి ఎంట్రన్స్ రాయగా ఇటీవలప్రభుత్వం ఫలితాలను ప్రకటించినది. ఫలితాలలోఆ యువకునికి 202 ర్యాంక్ సాధించారు.ఒకమారుమూలరైతు కుటుంబంలోజన్మించిన కొండారెడ్డి పీజీ మెడిసిన్‌లో మంచి ర్యాంకు సాధించడం పట్ల గ్రామ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు రఘునాథరెడ్డి చంద్రకళ వీరు నిత్యం వ్యవసాయం చేసుకుంటూ కు మారుని ఉన్నత చదువులు చదివించారు. తాను పీజీలో పీడ్రియాటిక్ (చిన్నపిల్లల వైద్యం) కోర్సును తీసుకోను న్నట్లు అతను తెలిపారు.తనకుతెలం గాణలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ మరియు తమిళనాడులోని మద్రాస్ మెడికల్ కాలేజీ రెండింటిలో సీటు వస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా

## మొక్కలు నాటిన ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
గురువారం ఉదయం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో గంగమ్మ గుడి ప్రాంగణంలో ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా మేదర సంఘము వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు చే గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో వెదురు చెట్లు నాటించారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూప్లాస్టిక్‌వస్తువులనుతగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని వెదురు ఉత్ప త్తులను వాడి కాలుష్యాన్ని నివారించాలని తెలిపారు.

# దివంగత మాజీ మంత్రికి ఘన నివాళి

- హసనాపురం గ్రామం గొల్లపల్లెలో ఘనంగా రాజగోపాల్ రెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమం
- నివాళులర్పించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** దివంగత మాజీ మంత్రి రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజానేత అని మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన 12వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు పప్పిరెడ్డి అమరనాథ్ రెడ్డి, అయోధ్యాపురం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం మండలంలోని హసనాపురం గ్రామంలోని గొల్లపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, ఆయన ప్రజాసేవలను ప్రస్తావిస్తూ శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పేదల కోసం అనేక సేవలందించార ని, అహింసవాదిగా పేరుగాంచార న్నారు. అయిదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి వెలిగల్లు తదితర ప్రాజెక్టుల రూపకల్పనలో కీలక పాత్ర వహించారని తెలిపారు. ఈ సందర్భంగా పప్పిరెడ్డి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్పిటీసీ మాసన వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు నాగభూషణ్ రెడ్డి, వెం కట రెడ్డి, రామాంజులు, బాబు రెడ్డి, రఘు,మాజీ సర్పంచ్ రాజారెడ్డి, యువజన నాయకులు సూరం వెంకట సుబ్బారెడ్డి,మాజీసింగల్‌విండోఅధ్యక్షుడు యర్రంరెడ్డి,చలమారెడ్డి,నాగేంద్ర రెడ్డి, రంగారెడ్డి , మాజీ డైరెక్టర్ ఆంజనేయులు,సయ్యద్ అమీర్, హాజీమ్, శివయ్య,కొవ్వూరిఈశ్వర్‌రెడ్డి,దివ్యకుమార్ రెడ్డి, వినోద్ రెడ్డి,భార్గవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కీటక జనిత వ్యాధులపై చింతరాజుపల్లిలో అవగాహన సదస్సు

కడప జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని చింతరాజు పల్లిలో గురువారం నాడు కడప జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ వొంటిమిట్ట వైద్యురాలు సి.భావనా రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఐ.సుబ్బరాయుడు కీటక జనిత వ్యాధుల పై చింతరాజుపల్లి సచివాలయం పరిధిలో కల చింతరాజుపల్లి హరిజనవాడ మరియు గాండ్లపల్లి విస్తుత పర్యటన చేసారు. అక్కడ గ్రామ ప్రజలకు కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇంటి ఇంటికి తిరిగి లార్వా సర్వే మరియు వైరల్ జ్వరాల సర్వే చేసినారు. అక్కడ వారికి రక్తపరీక్ష నిర్వహించగా అందరికి నెగెటివ్ వచ్చింది . అక్కడ గ్రామ ప్రజలు అందరికి ఆరోగ్యం నిలకడగా ఉంది. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సి.భావనరెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఐ.సుబ్బరాయుడు హెల్త్ సూపర్‌వైజర్లు జి.భాస్కరరెడ్డి ఎ.లక్ష్మీ నరసమ్మ ఆరోగ్య కార్యకర్త ఎస్.కరీమున్నీసా ఆరోగ్య కార్యకర్త(పురుషుడు) ఎ.వెంకటసుబ్బయ్య ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు: తాహసిల్దార్ పీర్ మున్నీ

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మండలంలోని మిట్టమీద పల్లి గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిలువు ఉంచారని సమాచారం రావడంతో రాజంపేట డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, వీఆర్వో, దాడిలు నిర్మించారు ఈ దాడిలో 252 అక్రమ రేషన్ బియ్యం మూటలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ పీర్ మున్ని మాటతో పేదలకు చందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించిన రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచిన అక్రమంగా తరలించిన వారిపై చట్టపరంగా కఠన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఆర్టీసీ బస్టాండ్‌ను అన్ని విధాల మరమ్మత్తులు చేపడతాం

ఆర్టీసీ సంపద జాతీయ సంపద ప్రజలు గుర్తించాలి – ఆర్టీసీ రాజంపేట డిఎం రమణయ్య



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్ ఎటువంటి సౌకర్యాలకు నోచుకోకపోగా మందు బాబులకు అడ్డాగా పందులకు నిలయంగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రజలకు అనుగుణంగా మార్చేందుకు ఆర్టీసీ అధికారులు ఒక అడుగు ముందుకు వేశారు. గురువారం, ఆర్టీసీ డిఎం రమణయ్య వారి సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. ముళ్ళపదలతో ఉన్న ప్రాంతాన్ని అక్కడనే ఏర్పాటు చేసిన కంట్రోలర్ గల్లా చంద్రకు బాధ్యత అప్పగించి బస్సులు నిలబడేటట్లు ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ అధికారులునిర్లక్ష్యం చేస్తే జాతీయ సంపద దుర్వినియోగం చేస్తారని కనురెప్ప పాట కూడా సంపదపై ఎవరు కన్ను పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా ఉన్నత స్థాయిఅధికారులతోచర్చించినట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీమరుగుదొడ్లను బాగు చేసిన దాతలను కలిసిన ఆర్టీసీ డిఎం : దాతల సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ లో తాగునీరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించి ఆర్టీసీ సంపద మన సంపదని భావించి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులే కాకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం ప్రజల కోసం ప్రయాణికుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటుకు సిద్ధం చేసిన వారు. ఆర్టీసీ డిఎం ను కలిశారు. ఇప్పటికైనా ఆర్టీసీపై తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని కూడా అక్కడికి వచ్చిన వారు ఆర్టీసీ డిఎం కు తెలియజేశారు. ఆర్టీసీ బస్సులో భారీగా సిబ్బందిని తీసుకొని బస్టాండ్‌ను సందర్శించారు. అక్కడ వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆక్రమణకు గురవుతున్న వాటిపై చట్ట ప్రకారం వెళతామని కూడా డిఎం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో పందులు నివాసం ఉండడం చూసి పందులు రాకుండా పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆరోగ్య శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని పంచాయతీ వారి సహకారం తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఆర్టీసీ హెడ్ క్లర్క్ రమణ, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నర్వకాటిపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని నరవక్కాటి పల్లి గ్రామ పంచాయతీలో బుధవారం నాడు స్వస్త్ నారి స శక్త పరివార్ కార్యక్రమంనిర్వహించడంజరిగినది. ఇందులోచిన్నపిల్లలకువాక్సినేషన్,గర్భిణీ పరీక్షలు,పంటి,కంటి పరీక్షలు,కాన్సర్ పరీక్షలు,బీపీ,షుగర్ పరీక్షలు చేయడం జరిగినది. గర్భిణీలకు పోషకాహారం వలన కలుగు లాభాలగురించి అంగన్వాడీ సూపర్వైజర్ వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన యోగానంద రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లె వైసీపీ యువ నాయకుడు యోగానంద రెడ్డి గురువారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగాయువత రాజకీయాల్లోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యోగానంద రెడ్డి మాట్లాడుతూమాజీముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని,వైఎస్ఆర్సిపి సిద్ధాంతాలను, అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా కూటమిప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. నిమ్మనపల్లి మండలంతో పాటు మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేయాలని తెలిపారన్నారు. మాజీముఖ్యమంత్రిజగనన్న సూచనలు, సలహాలతో ముందుకు సాగుతానని త్వరలో జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికలతోపాటు 2029లో శాసనసభఎన్నికల్లోవైసీపీగెలుపేలక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన టిడిపినేత గిరిధర్ రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల వేసి దుశాలలతో సన్మానించారు. నియోజకవర్గంలోనిరాజకీయసమీకరణల గురించి, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మంత్రితో చర్చించారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ తంబళ్లపల్లె నియోజకవర్గానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి జరిగేలా చూస్తానని మంత్రి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గిరిధర్ రెడ్డి వెంట పెద్దమండ్యం టిడిపి నాయకులు నాగూరు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటేలో మదనపల్లె విద్యార్థిని ప్రతిభ

– బంగారు పతకం కైవసం చేసుకున్న కీర్తన




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ పాఠశాల ఆధ్వర్యంలో కర్నూలులో జీకేయంఏ నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మదనపల్లికి చెందిన తమ్మిశెట్టి రాజేంద్ర బిన్లా కుమార్తె టి.కీర్తన బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.ఈ పోటీలలో పాఠశాల నుండి 26 మందికరాటేవిద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి,కరాటే మాస్టర్ సదాశివకు,కీర్తన తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలపారు. తమ కుమార్తె జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించడానికిసహకారంఅందించినసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు కీర్తనను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పథకాలు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# పీలేరు నియోజకవర్గ రైతుల సమస్యలు పరిష్కరించండి



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న రీ సర్వే తప్పుల తడకగా మారిందని దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారికిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆయనకు అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవకాశం ఇవ్వడంతో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో 63 గ్రామాల్లో భూములు రీసర్వే చేయడంతో రైతులు తమ అవసరాలకు అప్పు తెచ్చు కోవాలన్న, అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ జరగడం లేదని, అన్నమయ్య జిల్లాలో కూడా పలుచోట్ల అదే పరిస్థితి ఏర్పడిందని, జగనన్న రీ సర్వే రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర లేదని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకొని వెళ్ళినట్లు ఆయన తెలిపారు. వెంటనే సంబంధిత మంత్రులు స్పందించి రైతులకు సమస్య పరిష్కార మార్గం చూపించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** విజయవాడలో ఎం.బి.కె విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 12వ తేదీన జరగనున్న దశాబ్ద ఐక్యత – భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కడప జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సిద్ధవటంలోని ఎమ్మార్సీ వద్ద గురువారం భవిష్యత్తు పోరాట సభ గోడ పత్రాలను ఎంఆర్సి సిబ్బంది,పార్ట్‌టైం ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పోస్టర్ను ఎంఆర్సి గోడకు అతికించి వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉపాధ్యాయులను ఇతర విభాగాల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్‌చేశారు.ఆంధ్రప్రదేశ్‌సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఏర్పడి దశాబ్ది కాలం పూర్తయిన నేపథ్యంలో అక్టోబర్ 12వ తేదీనదశాబ్దఐక్యత –భవిష్యత్తు పోరాట సభను ఏర్పాటు చేస్తున్నారని, సమగ్ర శిక్షకిందపనిచేసేఅన్నివిభాగాలఉద్యోగులు హాజరుకావాలని ఆయన కోరారు.



# ప్రపంచ బ్యాంకు సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలి




### ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి – యుటిఎఫ్ డిమాండ్

**రాజంపేట,మేజర్ న్యూస్ :** ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం సాల్ట్ పథకంలో పాఠశాల ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, తక్షణం ప్రభుత్వం సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని ,ప్రభుత్వ విచారంగాన్ని పరిరక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ .వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు జరుగుతున్న యూటీఎఫ్ రణభేరి కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలో రాజంపేటలో పాల్గొన్న ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేస్తూ నాణ్యమైన విద్యార్థిని తయారు చేయడం,అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థిని తయారు చేయటం లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి 1860 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుందని, ఈ అప్పులో భాగంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యంగా అప్పు ఉందని విమర్శించారు. దీన్ని రద్దు చేయాల్సిన నూతన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం యధాతథంగా దీన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలహీన పరుస్తుందని విమర్శించారు. సాల్ట్ పథకం వలనే ఈరోజు పాఠశాల పని దినాల్లోనే ట్రైనింగ్ ఇస్తున్నారని రకరకాల, బోధనేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులపై రుద్దుతున్నారని బలవంతం చేసి ఇబ్బందులకు గురి చేస్తు న్నారని తెలియజేశారు. సాల్ట్ పథకానికి సమాచారాన్ని ,గణాంకాల్ని ఇవ్వటం కోసం అలాగే గిన్నిస్ బుక్ రికార్డుల కోసం ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురి చేయటం, పిల్లలకు అక్షరాలు చెప్పకుండా చేసేటువంటి ధోరణి వల్లే ఈరోజు ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులసంఖ్య తగ్గుతుందనే అంశాన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాలు అన్నిటి నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకు కు గణాంకాలు ఇవ్వటం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని సూటిగా ప్రశ్నించారు. 2023 జూలై నుండి ఇవ్వాల్సిన 12వ పిఆర్సి చైర్మన్ ఇంతవరకు నియమించలేదని, నాలుగు డి ఎ లు బకాయిలు ఉన్నాయని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. వీటన్నిటిమీద ఒక్కసారి అంటే ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు చర్చించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించాలని డిమాండ్ చేశారు. సహాధ్యక్షులు సురేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు బి. లక్ష్మిరాజ, ఎస్ .జయచంద్రా రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బి. హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జాబీర్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రమణమూర్తి, మండల అధ్యక్షుడు నాగేంద్ర,ప్రధాన కార్యదర్శి శివయ్య,రఫీ,మాధవమూర్తి, నరసింహా రావు, రవిచంద్ర ప్రసాద్, యు.వెంకట సుబ్బయ్య, కె .శివ కుమార్ ఎన్.శ్రీనివాసులు, ఏం.వెంకట రమణ, డి.ఈశ్వర రాజు,సాంబశివరావు,చంద్రయ్య,ఉదయ్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అప్పినపల్లి ఈశ్వరాచారి జ్ఞాపకార్థం చైతన్య సర్వీస్ సొసైటీలో అన్నదానం

– ఏబిసి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏబిసి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తండ్రి స్వర్గీయ ఈశ్వ రాచారి జ్ఞాపకార్థం గురు వారం పట్టణంలోని దేవతా నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లా డుతూ మా తండ్రి ఈశ్వరాచారి అంటే తనకు చాలా ఇష్టమని,ఆయన పేరిట సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందులో భాగంగా తన తండ్రి జ్ఞాపకార్థం చైతన్య సర్వీస్ సొసైటీ,ఆనంద వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు.చైతన్య సేవా సంస్థ నిర్వాహకులు చిన్నారులు,వృద్ధులకుమెరుగైనసౌకర్యాలు కల్పిస్తున్నారని ప్రశంసించారు.ఈ సంస్థకు భవిష్యత్తులోనూ తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.అనంతరం సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఎల్లప్పుడూముందు ఉంటారన్నారు.చైతన్య సంస్థకు ఆయన అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో మరింత మంది దాతలు తమ సంస్థకు సహాయ,సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అప్పినపల్లి భాస్కరాచారి సతీమణి సుజాత, చైతన్య సంస్థ చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# చిత్తూరులో అంగరంగ వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

– విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం చిత్తూరులో వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మలతోపాటు మదనపల్లె పట్టణానికి చెందిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి హాజరయ్యారు.ముందుగా ప్రముఖులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వల గావించారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.విశ్వకర్మల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంద న్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం విశ్వకర్మల కొరకు ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింద న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,కార్పొరేషన్‌చైర్మన్ కమ్మరి పార్వతమ్మ,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాల సహాయ ,సహకారాలతో విశ్వబ్రాహ్మణ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# నిశ్చితార్థంలో హల్ చల్ చేసిన యూట్యూబ్ కార్తిక



### కాళహస్తి అబ్బాయి చిట్వేలి అమ్మాయి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** యూట్యూబ్‌లో ఇటు మధ్యకాలంలో కార్తీక్ అనే చిన్న పాప చేసే రీల్స్ అందర్నీ ఆనందింప చేసే విధంగా వారి వీల్స్ ఉన్నాయి. గురువారం, కార్తిక మేనమామ బాలాజీ, చిట్వేలిలో వివాహం కుదిరింది నిశ్చితార్థానికి వచ్చిన ఆ కుటుంబ సభ్యులందరికీ చిట్వేలి మండలంలో ఘనస్వాగతమైన లభించింది. యూట్యూబ్లో అందరిని అలరిస్తూ బాలాజీ మామ భూలక్ష్మి అంటూ చిట్టి మాటలు మాట్లాడే యూట్యూబ్‌లో ఫేమస్ అయిన కార్తిక, చిట్వేలి లో కనపడగానే అందరూ ఆ పాపతో సెల్ఫీలు తీసుకునేందుకు మహిళలుఎగబడ్డారు.కార్తికతోపాటువాళ్ళ అమ్మా నాన్న అమ్మమ్మ నాన్నమ్మ ఇద్దరు మేన మామలు కుటుంబ సమేతంగా చిట్వేలి నిశ్చి తార్థంలో ఆనందంగా జరిగింది కార్తిక మేనమామ అయిన బాలాజీకి చిట్వేలి గ్రామానికి చెందిన వధువుతో వివాహం నిశ్చయం అయింది. అటు బ్రాహ్మణ వీధి,ప్రధానరహదారిపై ఉన్న ఆ పాపను గుర్తించిన వారల కార్తీక ను చూసేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా కార్తికా వాళ్ళ నాన్న దండు సురేష్ రెడ్డి,మాట్లాడుతూ మీ అందరి అభిమానమే మాకు శ్రీరామరక్ష అన్నారు. చిట్టి పొట్టి మాటలతో అందరిమనసుదోచుకున్ననాబిడ్డకుఇంతటి ఆదరాభిమానం అందిస్తున్న అందరికీహృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు.కార్తికకుటుంబ సభ్యులందరూ సబ్స్క్రైబర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలఅనంతరంబ్రాహ్మణ వీధిఆంజనేయస్వామిమండపంలో నిశ్చయతాంబూలంబాలాజీకి ఘనంగా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు కార్తిక అభిమానులువధువుకుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో అవకతవకలు

– నిజనిర్ధారణకు హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలి – ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రసంగం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా గురువారం అసెంబ్లీ సాక్షిగా మదనపల్లి మెడికల్ కాలేజ్ నిర్మాణంలో జరిగిన అవకతవకలు వెలికితీయడానికి హౌస్ కమిటీ వేయాలని కోరారు.ఆ కమిటీలో మాజీ ముఖ్య మంత్రిజగన్మోహన్‌రెడ్డినికూడవుండేలా చూడాలని, అప్పుడే భవన నిర్మాణంలో జరిగిన అవినీతిని వారు కూడా గుర్తించే అవకాశం వస్తుందని పేర్కొన్నారు.మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి ఇప్పటికి 65 కోట్లు నిధులు డ్రా చేశారని వెల్లడించారు.మెడికల్ కళాశాల భవనం కనీసం వందేళ్ళు ఉండాలి,అయితే మదనపల్లి మెడికల్ కళాశాల భవనం నాణ్యత లోపాల కారణంగా పదేళ్ళలోనే కూలిపోయే ప్రమాదం ఉందని అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టారు.ఈ కళా శాల భవన నిర్మాణ పనుల్లో ప్రస్తుత ఎంపీ,మాజీ మంత్రి వారి అనున్యాయులు చాలా అవకతవకలు చేశారని ఆరోపించారు.ఈ కళాశాల భవన నిర్మాణ లోపాలను పరిశీలించ డానికి హౌస్ కమిటి ఏర్పాటు చేయాలని,ఈ కమిటీలో మాజీ ముఖ్య మంత్రిని కూడ ఉండేలా చూడాలని కోరారు.హౌస్ కమిటీక్షేత్రస్థాయిలో మెడికల్ కళాశాల భవనాలను పరిశీలించి వాటి నాణ్యతను తెలుసుకోవాలని, అంతే కాకుండా భవన నిర్మాణ కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేసిన నిర్మాణాల వల్ల కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.మెడికల్ కళాశాలలో భావిభావితరాల విద్యార్థులు చదువుకోవడానికి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా భవన నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.దీనిపై హౌస్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని విజ్ఞప్తి చేశారు.

# బిసి కుల జనగణన పూర్తిచేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

– బీసీహెచ్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లేముందే బిసి కుల జనగణన పూర్తిచేసి,బీసీ జనాభా నిష్పత్తిని తేల్చి చెప్పాలని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 67 నుంచి 69 శాతం బిసిలు వున్నారని వెల్లడించారు. అయితే కొంతమంది బీసీల రిజర్వేషన్ శాతాన్ని వారే ఇంత కావాలని స్పష్టతనిస్తూ బీసీ వర్గాలలో అయోమ యాన్ని సృష్టించడం సమంజసం కాదన్నారు.బీసీ నాయకులంతా రిజర్వేషన్లు ఇంత కావాలనే అంశాన్ని పక్కన పెట్టి మనమెంతో మనకంత అనే





నినాదంతో ముందుకు సాగితేనే బీసీల జన కులగణన జరుగు తుందని స్పష్టం చేశారు.కొంత మంది స్వప్రయోజనాల కోసం జాతిని తాకట్టుపెట్టే ప్రయత్నంచేయవద్దనిహితవుపలికారు.గత శాసన సభ ఎన్నికల సమయంలో అనేకమంది కూటమి పార్టీలపెద్దలు తనను సంప్రదించి మద్దతు కోరడం జరిగిందని,ఆ సమయంలో బీసీల జాతికి మంచి జరుగుతుందనే సదుద్దేశంతోనే కూటమికి మద్దతు నిచ్చామన్నారు.బీసీ హక్కుల పోరాట సమితిరాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరామత్ బాషా, రాష్ట్ర గౌరవ సలహాదా రులు చిన్నరెడ్డప్ప, రాయల సీమఉపాధ్య క్షులు వెంకటేష్,రాయల సీమసహాయ కార్యదర్శి చామంచిసిద్దయ్య,రాష్ట్ర ముఖ్య కార్యవర్గసభ్యులు గాలివెంకటేష్,పార్లమెంట్‌కార్యదర్శి లక్ష్మీ నారా యణ, గౌరవ అధ్యక్షులు శేషాద్రి నాయుడు, గౌర వసలహాదారులు ఎం.రెడ్డెప్పరెడ్డిలు పాల్గొన్నారు.

# ఛలో మదనపల్లి మెడికల్ కాలేజీని జయప్రదం చేయండి

– వైసిపి యువనాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి పిలుపు – మాజీ మంత్రి పెద్దిరెడ్డి హాజరవుతున్నట్లు వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి హయాం లో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాలలను పి-3 పద్ధతిలో నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని,దీనికి నిరసనగా వైఎస్ఆర్సిపి అధినేత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు అనగా శుక్రవారం తలపెట్టిన ఛలో మదనపల్లి మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి యువ నాయకులు, మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలల



నిర్మాణాలకు శ్రీకారం చుట్టి కొంతమేర నిర్మించా రని,అందులో మూడు కళాశాలలో తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు.ప్రస్తుతం అధికా రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పి-3 విధానాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేసేందుకు కుట్రలు పన్నుతోందన్నారు.ఈ నిరసన కార్యక్రమానికివైఎస్ఆర్సిపిరీజనల్‌కో -ఆర్డినేటర్, మాజీమంత్రి,పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి మదనపల్లి ఇంచార్జ్ నిసార్ అహ్మద్, వైసిపి అనుబంధ విభాగాల నాయ కులు హాజం వుతున్నట్లు ఆయన తెలిపారు.వైయస్సార్సీపి శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గంగమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదానం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ ద్వారా 15వ గురువారం కామిశెట్టి బద్రీనాథ్ కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు గురువారం నాడు శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు, దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియ జేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారుఅనుగ్రహిస్తేనిత్య అన్నదానం చేయాలనే తన ఆకాంక్షను బత్యాల ఈ సందర్భంగా వెల్లబు చ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలి

సిడిపిఓ భాగ్యమ్మ..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపూరుకోట పంచాయతీ చీకుశెట్టుపల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భవతులు,బాలింతలు చిన్నపిల్లలకు అందించే పోషక ఆహారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యమ్మ గర్భవతులు బాలింతలు చిన్నపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం కోసం గర్భవతులు బాలింతలు ఐదు సంవత్సరాల లోపు గల పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పిల్లల ఎత్తు, బరువు, ఉబకాయం గురించి, చిన్నపిల్లల్లో వయసుకు తగ్గ బరువు హెచ్చు తగ్గులు ఉన్నా తీసుకోవలసిన జాగ్రత్తలు పోషక విలువలపై తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోషక ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో సుపోషిత్ భారత్, సాక్ష్యం భారత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రభావతమ్మ, ఏఎన్ఎం లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు రేణుక, మంజుల, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులు నిరసన...





**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలో గురు వారం మండలంలోని నాయి బ్రాహ్మణులు ఇతర రాష్ట్రాల వారు బార్బర్ షాపులు నడపకూడదు అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండలం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో తరాల నుండి మంగళ వాయిద్యాలు బార్బర్ షాప్లు నడుపుకుంటూ కులవృత్తిగా నా వీటినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మాకు ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చిన వారు షాపులు కార్పొరేట్ స్థాయిలో నడుపుతూ మా జీవనానికి అడ్డంకిగా నిలుస్తున్నారని తెలిపారు.అధికారులు మా సమస్యను అర్థం చేసుకొని ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారిని మా ఊరి నుండి బార్బర్ షాపులు నడపకుండా నియంత్రించి మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ నిరసన కార్యక్ర మంలో నాయి బ్రాహ్మణులు, శేఖర్,సుధాకర్,మంజు, నాగరాజు,కేశవులు వెంకటేష్,శ్యామ్, విజయ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

– సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా : కమిషనరుకు వినతి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 12వ పిఆర్సీ ప్రకటించి,ఆ మేరకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు 12వ పిఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని,గత సమ్మె కాలంలో బకాయి పడిన జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విధుల్లో ఉంటూ కార్మికుడు మరణించినా,అనారోగ్యంతో రిటర్మెంట్ అయినా వారి పిల్లలకే ఉద్యోగాలు కల్పించాలన్నారు.పర్మనెంట్ కార్మికులకు డిఏ బకాయిలు, సరెండర్‌లీవు బకాయిలు చెల్లించాలని,జీవో నెంబర్ 36ను అమలు చేయాలని తెలిపారు.వయోపరిమితిని60నుంచి 62లకు పెంచాలని,దహన సంస్కారాలకు రూ.20 ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత కరోనా కాలంలో నియమించు కున్న 80 మంది దినసరి పారిశుద్ధ్య కార్మికులకు పెండింగులో ఉన్న మూడు నెలల జీతం వెంటనే చెల్లించి,వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ జీవి పల్లవిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## మిట్స్ యూనివర్శిటీలో ముగిసిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లో గురువారం ఆల్ ఇండియా కౌన్సిల్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించబడింది.వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులకు వేదికను అందించడం ద్వారా వారిలో ఆవిష్కరణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెం పొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని యూని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ పేర్కొ న్నారు.హ్యాకథాన్ సమయంలో,బహుళ విభాగ విద్యార్థి బృందాలు విభిన్న డొమైన్‌లలో సమస్య ప్రకటనలకు వినూత్న పరిష్కారాలను రూపొంది ంచడానికి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని ,తద్వారా విద్యార్థులకు నూతన పరి శోధనపై అవగహన పెరుగుతుందని ఆయన అన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసిటిఈ నిర్వహించిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథానులో పాల్గొనడానికి మిట్స్ యూనివర్సిటీ నుండి ఉత్తమ విద్యార్థి జట్లను గుర్తించి, మార్గనిర్దేశం చేయడానికి అంతర్గత రౌండ్ ఒక స్క్రీనింగ్ వేదికగా పని చేసిందన్నారు.ఈ కార్యక్ర మంలోవిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం, సృజనాత్మక ఆలో చనలు, జట్టుకృషి సాంకేతికనైపుణ్యాన్నిప్రద ర్శించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పరిశ్రమల నుంచి నిపుణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ ఎస్.గోపాల కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## చమర్తిని సన్మానించిన టీడీపీ విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు

### అండగా ఉంటానని హామీ ఇచ్చిన చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ మరియు అసెంబ్లీ టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ని టీడీపీ పార్లమెంట్ విభిన్న ప్రతిభం తుల విభాగ అధ్యక్షులు ఆర్.సుబ్రమణ్యం రెడ్డి మరియు మదనపల్లి తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడు తూ అన్ని విధాలా అండగా ఉంటానని,సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెం ప్రకాష్ నాయుడు, కాశి, శ్రీ రామ్,శ్రీను,ప్రభాకర్,సికిందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం చేయాలా...ఈత కొట్టాలా

▪ మండల కేంద్రంలో రోడ్లపై స్విమ్మింగ్ పూల్స్ ▪ ఆదమరిచారంటే అంతే ▪ నాయకులకు అధికారులకు కనిపించడం లేదా



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** ఏమో సార్ నాకు కనిపించదు అనే రవితేజ డైలాగ్ లాగా పుల్లంపేట మండల కేంద్రంలో రోడ్డుపైనే స్విమ్మింగ్ పూల్స్ కనిపిస్తూ, రోజు అనేకమంది ప్రజలు ఇబ్బం దులకు గురవుతుంటే నాయకులు మాత్రం ఏమో సార్ మాకు కనిపించదు, అభివృద్ధి చేస్తున్నామనే డబ్బా కొట్టుకోవడం తప్ప పుల్లంపేట లో ఏమి జరిగినా, ప్రజలు ఎంత అవస్థలు పడ్డ మాకు అవసరం లేదన్నట్లు అధికారులు నాయకులు వ్యవహరిస్తున్న తీరు ఎలాంటిదో పుల్లంపేట మండల కేంద్రంలోని చిట్వేలుకు వెళ్లే రహదారి లోని పోలీస్ స్టేషన్ సమీపంలో రహదారి పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. ప్రజల పోలీస్ స్టేషన్కు వెళ్లాలన్న, రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్ళాలన్నా, ఎస్బిఐ బ్యాంకుకు వెళ్లాలన్న ఇటువంటి దారుణ రహ దారిలో అష్ట కష్టాలు పడి వెళ్లాల్సిందే. దాదాపు పది గ్రామాల ప్రజలు రాజంపేటకు వెళ్లారన్న కోడూరుకు వెళ్లాలన్న చిట్వేలి వైపు నుండి ఈ స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టి వెళ్లాల్సిందే. మరి ప్రజలు ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న అక్కడ రోడ్లు వేసాం, ఇక్కడ వేసాం, అక్కడ టెంకాయ కొట్టాం, ఇక్కడ రిబ్బన్ కట్ చేసాం అంటూ డబ్బా కొట్టుకునే నాయకులు,అధికారులకు మరి ఈ దారుణ రహదారి కనపడలేదేమో.ఇప్పటికీ కనిపించకపోతే భవిష్యత్తులో వాళ్ళు కూడా కనపడరని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## శ్రీరాంబాలాజీ ఆలయ చైర్మన్‌గా సిద్దులయ్య



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మచిరెడ్డిగారిపల్లె పంచా యతీ, చిన్నబిడికిలో వెలసివున్న శ్రీరాంబాలాజీ దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఆలయ చైర్మన్‌గా మాచిరెడ్డిగారిపల్లెకు చెందిన దేరంగుల సిద్దులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చిన్నబిడికి చెందిన బి.చీకు నాయక్ ను ఉపాధ్యక్షులుగా,బి. గోపాల్ నాయక్ కోశాధికారి,గౌరవ అధ్యక్షులుగా ఏడు మంది సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామములో 50 మందికి పైగా ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. దేవాలయం అభిరుద్ధికి అనునిత్యం జరిగే పూజా కార్యక్రమంలకు తమ వంతు సహాయ సహకారం అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామ న్నారు.ఆలయ పూజారి యగు లక్ష్మి నారాయణ స్వామి తీర్థ ప్రసాదములు శాలువాలతో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# ఉలవలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మానవునికి ఉలవలు తినడం వల్ల మనిషి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని కొందరు నిపుణులు సూచిస్తున్నారు.వాటిలో ఎక్కువగా ప్రొటీన్లు క్యాల్షియం ఐరన్ ఫాస్ఫరస్ ఫైబర్ పుష్కలంగా ఉంటాయని అన్నారు.ఉలవలు పోషకాహార లోపాన్ని తగ్గించడంలో కాకుండా, డయాబెటిస్ నియంత్రించడంలో చాలా వరకు సహాయపడతారని అంట్టున్నారు.అధిక ఫైబర్ కంటెంట్ వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు నుంచి ఉపశమనం కలుగుతుందని చెబుతారు.అదేవిధంగా శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తుందని అలాగే మూత్ర శయ సమస్యలు నుండి కూడా ఎంతో ఉపశమనాన్ని పొందవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.

## టి.కమ్మపల్లి పంచాయతీ రైతులకు సబ్సిడీ డ్రోన్ స్ప్రేయర్ మంజూరు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామ పంచాయతీకి చెందినటువంటి శ్రీ ఆంజనేయ రైతు మిత్ర సంఘానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి సౌజన్యంతో 9,80,000 విలువ చేసే డోన్ స్ప్రేయర్ ను50% రాయితీతో ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఓ.యస్.డి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ అవగాహన, కార్యదీక్షత ఉన్న రైతులు ఈ అవకాశం ఉపయోగించుకున్నందుకు సంతోషమని ఈ యొక్క డ్రోన్ ను సక్రమంగా ఉపయోగించుకుంటూ అరటి, బొప్పాయి వివిధ రకాల పంటలకి డ్రోన్ సహాయంతో నానో యూరియా, నానో డిఏపి,వివిధ రకాల పురుగు మందులను ఉపరితలం నుండి స్ప్రేయింగ్ చేస్తే మంచి లాభాలు ప్రయోజనాలు కలుగుతాయని, డ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు సేవలు అందించాలని కోరారు. ఇటువంటి పథకాలను రైతులు గ్రూపులుగా ఏర్పడి ఉపయోగించుకోవాలని అవకాశం ఉన్నప్పుడు గవర్నమెంట్ వారు ఇచ్చే ప్రతి ఒక్క సబ్సిడీ పరికరాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్.యం సుశాంత్ కుమార్, మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి,మరియు బ్యాంకు సిబ్బంది, శ్రీ ఆంజనేయ రైతు మిత్ర గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు దెబ్బతిన్న వంతెనలు

### పరిశీలించిన తహసీల్దార్ మహబూబ్ చాంద్

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి సుండుపల్లె మండలంలో కురిసినభారీవర్షాలకుచెరువులు కుంటలు ఉప్పొంగడంతో మండల వ్యాప్తంగా పలు వంతెనలు దెబ్బతిన్నాయి. తిమ్మసముద్రం గ్రామంలోని ఓటి చెరువు పూర్తిగా నిండి మొరవ సాగడంతో చిట్టేడు వంకపై ఉన్న వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనివలన పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న వంతెనలను ఎమ్మార్వో మహబూబ్ చాంద్ పరిశీలిం చారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.



## కార్యకర్తలకు అండగా టిడిపి ప్రభుత్వం

### మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారుగురువారం రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలనీ కిచెందిన పార్టీ కార్యకర్త జల్లా .నాగరాజు అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున 5 లక్షలు ప్రమాద బీమామొత్తంఆయనభార్య కృష్ణమ్మ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు.రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు,రాష్ట్రఐటీశాఖమంత్రినారాలోకేష్ ,రాష్ట్ర రవాణా,యువ జన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గోసేవకు భక్తులు,దాతలు విరాళాల అందించి ఆదరించాలి

– శ్రీ వరాల ఆంజనేయస్వామి ఆలయంలో గోసేవా క్షేత్రం ఏర్పాటు – శ్రీ వరాల ఆంజనేయస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి పట్టణం,బి.టి.కాలేజ్ హాకీ మైదానానికి వెళ్లే మార్గంలో గల శ్రీ వరాల ఆంజనేయ స్వామి ఆలయంలో గోసేవా క్షేత్రంను ప్రారంభించడం జరిగిందని శ్రీ వరాల ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తెలిపారు.కావున గోమాత పోషణకు భక్తులు విరాళాల అందించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.సఖల దేవతలకు నిలయమైన గోమాతను పూజించడం వలన దైవకృపకు పాత్రులు కాగలరని సూచించారు. అంతేకాకుండా గోపూజ అనంతరం ఆలయంలో స్వామి వారికి నిత్య పూజ కైంకర్యాలు ప్రారంభమవుతయాన్నారు.అదే విధంగా సకల దేవతలకు నిలయమైన గోమాత ప్రదక్షణకు భక్తులకు ఏర్పాట్లు చేశామన్నారు.భక్తులు,దాతలు గోమాతకు పచ్చిగడ్డి,వరిగడ్డి,ఫీడ్ మరియు తౌడును అందించి గోసేవలో పాలు పంచుకోవాలని కోరారు.ఆలయానికి అనుబందంగా గోసేవా క్షేత్రానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని కావున భక్తులు ఈ యజ్ఞంలో భాగస్తులై స్వామి వారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

– కార్మిక,ఉద్యోగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని,నేటి నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మిక,ఉద్యోగుల సమస్యలుపై చర్చించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ సమితి సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో తిరుమల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా కార్మికులకు,ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు.12వ పిఆర్సీ ప్రకటించి, వేతనాలు పెంచాలని,ఉద్యోగులకు కార్మికులకు బకాయి ఉన్న డిఏ,ఇతర అలవెన్సులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .చనిపోయిన కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం సంవత్సరాలు తరబడి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పుకుంటున్నదని,రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని,మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రభుత్వమే నడపాలని,ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఈనెల 22వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో కార్మిక వర్గం,పేద ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్నపారిశుద్ధ్యకార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శిమాధవ్,ఏఐటీయూసీమదనపల్లినియోజకవర్గ కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి తిరుమల,జిల్లా సమితి సభ్యులు దేవా,మున్సిపల్ వర్కర్స్ యూనియన్నాయకులుచలపతినాయుడు,జానకి,రాధా,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప,మస్తాన్,రాధా,మాధవి తదితరులు పాల్గొన్నారు.